


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు 8





## స్కూల్ ఎదురుగా
# మద్యం దుకాణమా?

- భయాందోళనలో సెయింట్ బెనెడిక్ట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు
- కొత్తూరు తాడేపల్లిలో స్కూల్ ఎదురుగా మద్యం దుకాణం తొలగించాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు పట్టు
- పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన మెండెం జమలయ్యతో, గ్రామస్తులు

వివరాలు 2 లో



## పెడన పట్టణాన్ని స్వచ్ఛ పెడనగా మార్చడమే లక్ష్యం

వివరాలు 4లో...

## ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి

అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



వివరాలు 5లో..

## శ్రీ ఉద్దండ వేణుగోపాల స్వామి దేవాలయం పునఃనిర్మాణానికి శ్రీకారం

3





## వైభవంగా దుర్గా నాగేశ్వరస్వామి రథోత్సవం

6



రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా..

## 2026 - 27 బడ్జెట్

యువత, మహిళలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

ప్రజా సంక్షేమానికి, సమగ్రాభివృద్ధికి బలమైన పునాది

సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : సింగ్ నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026- 2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

### రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా..

# 2026 - 27 బడ్జెట్

5 కోట్ల ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని యువత, మహిళలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించబడిందని, రూ.3,32,000 కోట్ల భారీ వ్యయంతో రూపొందించిన ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమానికి, సమగ్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అన్నారు. సంక్షేమం అభివృద్ధి ఉద్యోగావకాశాలు అనే మూడు ప్రధాన సూత్రాలపై ప్రభుత్వం స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా, సామాజిక సమతుల్యత సాధించేలా ఈ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చారిత్రాత్మక స్థాయిలో నిధులు కేటాయించబడినట్లు తెలిపారు. ఎస్సీలకు రూ.20,644 కోట్లు, ఎస్టీలకు రూ.9,190 కోట్లు, మైనార్టీలకు రూ.6,090 కోట్లు, ఈడబ్ల్యూఎస్‌కు రూ.10,669 కోట్లు, మహిళాశిశువికలాంగుల సంక్షేమానికి రూ.4,582 కోట్లు, సోషల్ వెల్ఫేర్ శాఖకు రూ.11,118 కోట్లు కేటాయించడం ఈ ప్రభుత్వ సామాజిక నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. విద్య, ఆరోగ్యం రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్యకు రూ.32,308 కోట్లు, ఆరోగ్యానికి రూ.19,306 కోట్లు కేటాయించామని తెలిపారు. వృద్ధాప్య, విధవ, వికలాంగుల పెన్షన్ల కోసం రూ.27,719 కోట్లు కేటాయించడం ద్వారా సామాజిక భద్రతను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేలా అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు హౌసింగ్ రంగానికి రూ.6,357 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇరిగేషన్ రంగానికి దాదాపు రూ.20,000 కోట్లు కేటాయించడం ద్వారా రైతన్నలకు మేలు జరుగుతుందని, ముఖ్యంగా బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం గర్వకారణమని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల ద్వారా యువతకు భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మొత్తంగా 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. పురపాలక సంస్థల అభివృద్ధికి రూ.14,800 కోట్లు కేటాయించడం ద్వారా పట్టణాల మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని, మొత్తంగా ఈ 202627 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసే, ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా పెట్టుకుని రూపొందించిన అద్భుతమైన బడ్జెట్ అని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఈ బడ్జెట్‌ను సమర్థవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

### ఉల్లిపాలెం కాశీ విశ్వనాథ స్వామికి అన్నాభిషేకం

**కోడూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిపాలెంలో శ్రీ కైవల్యనాథ కాశీ విశ్వనాథ మందిరం వద్ద స్వామివారికి మహాశివరాత్రి సం దర్భంగా సోమవారం అన్నాభిషేకం నిర్వహించారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు ప్రత్యేక పూజల అనంతరం నిర్వాహ కులు ఆలయ ప్రాంగణంలో 2వేల మందికి భారీ అన్న సమారాధన చేపట్టారు.







# స్కూల్ ఎదురుగా మద్యం దుకాణమా?

**భయాందోళనలో సెయింట్ బెనెడిక్ట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు**

**కొత్తూరు తాడేపల్లిలో స్కూల్ ఎదురుగా మద్యం దుకాణం తొలగించాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు పట్టు**

**పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన మెండెం జమలయ్యతో, గ్రామస్తులు**






**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తూరు తాడేపల్లి గ్రామంలో సెయింట్ బెనెడిక్ట్ స్కూల్ ఎదురుగా తోటలో పెట్టిన మందు దుకాణం (బారు)వల్ల చదువుకునే పిల్లలకు, ఇబ్బందులు కలుగుతున్నాయని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి మెయిన్ రోడ్డు సెయింట్ బెనెడిక్ట్ స్కూల్ పెట్టి సుమారు 27 సంవత్సరాలు అవుతుంది ఈ స్కూల్ వల్ల కొత్తూరు తాడేపల్లి గ్రామానికి మంచి పేరు కూడా వచ్చింది. ఈ స్కూల్ కి చుట్టుపక్కల ప్రాంతాల నుండి దూర ప్రాంతాల వారు కూడా సుమారుగా 25 నుండి 30 గ్రామాల్లోని పిల్లలు 1100 మందికి పైగా చదువుకునేందుకు పిల్లలు ఈ స్కూల్‌లో ఉన్నారు.సెయింట్ బెనెడిక్ట్ స్కూల్ ఎదురుగా ఉన్న పుండరీక వరదవర్మ మామిడి తోటలో కొత్తగా ఒక పెద్ద మద్యం షాపు (బారు) పెట్టారు. ఈమధ్య షాపు 24 గంటలు తెరిచే ఉంటుంది. ఈ మధ్యం దుకాణంలో తాగిన వ్యక్తులు స్కూల్ ఎదురుగా ఉన్న కొండ వాగు వంతెనపై మద్యం మత్తులో విపరీతంగా అల్లర్లు చేస్తున్నారని, స్కూల్ పిల్లలు వచ్చేటప్పుడు, స్కూల్ అయిపోయిన తర్వాత తిరిగి ఇంటికి వెళ్ళే సమయంలో మద్యం దుకాణం వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని అక్కడికి వచ్చిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మద్యం మత్తులో బీరుచిసాలు పట్టుకొని గొడవలు చేస్తున్నారని దగ్గర్లో నివాసముంటున్న వాళ్లు కూడా రేత్రి పగలు తేడా లేకుండా తాగి వీరంగం సృష్టిస్తున్నారని, ఏ సమయంలో ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. గ్రామంలోని పెద్దలకు చెప్పిన పట్టించుకోవడంలేదు అని, పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని చెప్తున్నారు. వాళ్ళని వెళ్లి అడిగితే డబ్బులు పెట్టి కొనుక్కున్నది తీసేయడానికి కాదు అని అడిగిన వారిపై బార్ లో పనిచేసే వారు దురుసుగా సమాధానం చెబుతున్నారని గ్రామంలోని ప్రజలు చెప్తున్నారు. గ్రామంలోని చదువుకునే పిల్లలు చుట్టుపక్కల నుంచి వచ్చే వారందరూ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ పెట్టిన మద్యం (బార్) దుకాణాన్ని తొలగించాలని స్కూలుకు వచ్చే తల్లిదండ్రులు తాడేపల్లి గ్రామస్తులు కోరుకుంటున్నారు. స్కూల్ కి సాయంత్రం 10 వ తరగతి ఫైనల్ పరీక్షల నిమిత్తం చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు ప్రైవేట్ క్లాసులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో భయపడుతున్నారని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ దుకాణాన్ని స్కూల్ ఎదురుగా తొలగించాలని,చదువుకునే విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు, మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌ను కలుస్తామని చెప్పారు. ఈరోజు టీడీపీ పార్టీ మైలవరం నియోజకవర్గ ఎస్సీ కార్యదర్శి మెండెం జమలయ్య ఆధ్వర్యంలో గ్రామ గ్రామస్తులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ పై దండయాత్ర






**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలనే సదుద్దేశంతో పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేతృత్వంలో అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత స్వీయ పర్యవేక్షణలో డ్రగ్స్ పై దండయాత్ర అనే నినాదంతో 35 రోజులపాటు 510 కిలోమీటర్ల సైకిల్ యాత్రలో లో బాగంగా 21వ రోజు ఈ సైకిల్ యాత్ర కార్యక్రమం తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత ఘనంగా ముగిసింది. డ్రగ్స్ పై దండయాత్ర 21వ రోజు సైకిల్ యాత్ర 12 కిలో మీటర్ల మేర సాగింది. ఇప్పటి వరకు 282 కిలోమీటర్లకు చేరుకుంది. ఈ సైకిల్ యాత్ర ద్వారా ప్రజలను, యువతను ఉత్తేజితుల్ని చేయడానికి తిరువూరు ఎం.ఎల్.ఏ. కొలిక పూడి శ్రీనివాసరావు, అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత, రూరల్ డి.సి.పి.బి లక్ష్మి నారాయణ, స్థానిక జనసేన పార్టీ నేత నంబూరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొని యువతకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహిని కళాశాల నుండి అత్యంత వైభవంగా ప్రారంభమై సుందరయ్య కాలనీ, భగత్ సింగ్ రోడ్డు, మదర్ థెరిసా స్టాట్యూ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, చీరాల సెంటర్, బోస్ బొమ్మ సెంటర్ మీదుగా వాహిని కళాశాల వరకు సాగింది. ఈ క్రమంలో ""“డ్రగ్స్‌కు నో జీవితం మాకు కావాలి! ” అనే నినాదంతో అలుపనెది లేకుండా అత్యంత వైభవంగా ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమం రూరల్ డి.సి.పి.బి.లక్ష్మీ నారాయణ, ఏ.సి.పి. ప్రసాద రావు పర్యవేక్షణలో తిరువూరు ఇన్స్పెక్టర్కె. గిరిబాబు వారి సిబ్బందితో ఘనంగా ఏర్పాట్లు చేసినారు.

అత్యంత ప్రజా దారణతో రెట్టింపు ఉత్సాహంతో ఈ ర్యాలీ అత్యంత ఘనంగా సాగుతుంది. ఈ క్రమంలో పోలిశెట్టిపాడు, తిరు వూరు బైపాస్ సెంటర్లలో నిర్వహించిన అవగాహన సదస్సులలో విద్యార్థులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విశేష ఆధరణతో మద్దతు పలికినారు. ప్రజల మద్దతు పెరుగుతోంది అంటే కారణం ఒక్కటే: ఇది కేవలం కార్యక్రమం కాదు, భవిష్యత్తు కోసం జరుగుతున్న యుద్ధం. ఇది ఒక ర్యాలీ మాత్రమే కాదు. ఇది యువత భవిష్యత్తు కాపాడే సంకల్పం. ప్రజల ఆధారణాలతో ఈ దండయాత్ర మరింత శక్తిగా, మరింత వేగంగా ముందుకు దూసుకుపోతుంది. ఈ సందర్భంగా అధికారులు డ్రగ్స్ పై ఎటువంటి సమాచారాన్ని అయిన 112కు గాని 1972కి గాని తెలియజేయాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ https://events.ntrpolice.in/ లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 2500 మంది వరకు అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున స్థానిక మహిళలు పాల్గొన్నారు.





# శ్రీ ఉద్దండ వేణుగోపాల స్వామి దేవాలయం పునఃనిర్మాణానికి శ్రీకారం



పామర్రు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉద్దండ వేణుగోపాల స్వామి దేవాలయం పునఃనిర్మాణానికి గ్రామస్తులు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులు సమావేశమయ్యారు. శిథిలావస్థకు చేరుకున్న ఆలయాన్ని పునరుద్ధరించాల్సిన అవసరంపై గ్రామ పెద్దలు, అర్చకులు, భక్తులు విస్తృతంగా చర్చించారు. ఈ విషయంపై ఆలయ ధ్వజస్తంభ సమీపంలో భక్తులు సమిష్టిగా సమావేశమై పునర్నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని నిర్ణయించారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తీర్మానించారు. అలాగే విరాళాల సేకరణ కార్యక్రమాన్ని గ్రామస్థుల సహకారంతో ప్రారంభించాలని నిర్ణయించారు. దేవాలయ పునఃనిర్మాణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆలయ పునరుద్ధరణకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు, అర్చకులు వేదాంత శేషాచార్యులు, లోకేష్ ఆచార్యులు, ముదునూరు శివకృష్ణ, ప్రభాకరరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ ఆంజనేయ భజన బృందం సభ్యులు, గ్రామ ప్రజలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తా...

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సుధారాణి



పామర్రు మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గంలో అత్యంత కీలకమైన అధికార ప్రతినిధిగా తనకు ఇచ్చిన అవకాశం ద్వారా పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు మరింత కృషి చేస్తానని కాకాని సుధారాణి పేర్కొన్నారు. తనపై నమ్మకంతో తనకు పదవి లభించేందుకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోనికి తీసుకు వెళ్లడంతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచేందుకు కృషి చేస్తానన్నారు. తనకు పదవి అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి లకు ఈ సందర్భంగా ఆమె హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ప్రమాదాలకు కారణంగా మారిన సుందరయ్య పార్కులో క్రీడా సామాగ్రి

### వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి



గన్నవరం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా గన్నవరం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పుచ్చలపల్లి సుందరయ్య పేరు మీద ఏర్పాటైన సుందరయ్య పార్కులో చిన్నారుల క్రీడా సామాగ్రి శిథిలావస్థకు చేరుకుంది. పార్కులో ఏర్పాటు చేసిన ఊయలలు, జారుడు బల్లలు, ఇతర ఆటవస్తువులు తుప్పుపట్టి ప్రమాదకరంగా మారాయి. వీటిని ఉపయోగిస్తున్న చిన్నారులకు ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్రీడా సామాగ్రిని సమగ్రంగా పరిశీలించి, పనికిరాని వాటిని తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని లేదా అవసరమైన మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. పార్కులు ప్రజల విశ్రాంతి, చిన్నారుల వినోదానికి కేంద్ర బిందువులుగా ఉండాల్సిన వేళ, నిర్లక్ష్యంతో ప్రమాదాలకు నిలయాలుగా మారకూడదని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు ఆర్ హైమేశ్వరరావు అన్నారు. చీమలపాడు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ చీమలపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. వీరికి ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు చీమలపాడు పిఏసిఎస్ చైర్మన్ బెజవాడ శంకర్ అల్పాహారం ఏర్పాటు చేశారన్నారు. పదవ తరగతిలో 575 పైగా మార్కులు సాధించిన విద్యార్థికి 25,000 నగదు తరగతిలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి 15,000 నగదు బహుమతులు అందిస్తామని బొప్పన మహినాథ్ చౌదరి (ఎన్నారై) ప్రకటించినట్లు తెలిపారు. నూటికి నూరు శాతం పరీక్షా ఫలితాలు సాధించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడికి 5 గురు విద్యార్థుల కేటాయించి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల మానేసిన విద్యార్థులకు ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు రప్పించి విద్యను అందిస్తున్నామన్నారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.

## స్వచ్ఛ చల్లపల్లికి విశ్రాంత ఉపాధ్యాయుని విరాళం



చల్లపల్లి, మేజర్ న్యూస్ : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధన కోసం అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్న మన కోసం మనం ట్రస్టు విశ్రాంత ఉపాధ్యాయులు రావూరి సూర్యప్రకాశరావు రూ. 25వేల విరాళం అందచేశారు. స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ను సోమవారం కలిసి విరాళం అందించారు. గతంలోనూ సూర్యప్రకాశరావు మాస్టారు పలుమార్లు స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమ నిర్వహణకు విరాళాలను అందచేశారు. స్వచ్ఛ కార్యకర్తల తరపున డిఆర్కె కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

అవనిగడ్డ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో కొలువై ఉన్న అలివేలు మంగ రాజ్యలక్ష్మి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సోమవారం వేకువజామునే ఆగమ పండితులు అగ్నిహోత్రం విఖనసాచార్యుల బ్రహ్మత్వంలో మండలి అజయ్ దంపతులు స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు. తొలుత ప్రార్థనచార్యులు కృష్ణమాచార్యులు కళ్యాణం వెంకటేశ్వర స్వామికి పంచామృత గోక్షీర అభిషేకాలు చేసి స్వామివారిని అలంకరించారు. ప్రతి నెల శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో జరిగే స్వామివారి శాంతి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల భవనారాయణ దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ వాసు లు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక వికాస తరంగిణి భక్ బృందం వారు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేస్తూ గోవింద నామాలు పఠించారు.



ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి వందలాది మది భక్తులు ప్రసాదాలను స్వీకరించారు.

## పిల్లల అనుభవ అభ్యాస కేంద్రాన్ని ప్రారంభించిన కలర్ పెన్సిల్

విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశంలో ఇంటిగ్రేటెడ్ ఎర్లీ లెర్నింగ్, పిల్లల కంటెంట్ కంపెనీ అయిన కలర్ పెన్సిల్, చెన్నైలోని కిలంబాక్కంలోని జీఎస్టీ రోడ్‌లో ఉన్న స్కై హబ్ లో భారతదేశంలో మొట్టమొదటి పిల్లల అనుభవ అభ్యాస దుకాణాన్ని ప్రారంభించినట్లు ఈ రోజు ప్రకటించింది. ప్రముఖ నటి వాణి భోజన్ ఫిబ్రవరి 15న ఈ ప్రధాన దుకాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఉల్లాసభరితమైన, ఆచరణాత్మక అభ్యాసం కోసం మొట్టమొదటి గమ్యస్థానంగా రూపొందించబడిన కలర్ పెన్సిల్ ఎక్స్‌పెరియెన్షియల్ స్టోర్ పిల్లలు, కుటుంబాల కోసం క్యూరేటెడ్ లెర్నింగ్ జోన్‌లు, ఇంటరాక్టివ్ ప్లే, లీనమయ్యే ఆవిష్కరణ అనుభవాలను కలిపిస్తుందని కలర్ పెన్సిల్ వ్యవస్థాపకులు పి. నారాయణన్ తెలిపారు. ఈ స్టోర్ కలర్ పెన్సిల్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని,, బ్రాండ్ యొక్క కొత్త గుర్తింపును ఆవిష్కరించడంతో సమానంగా ఉంటుందన్నారు. ఈ చెన్నై ప్రారంభం రాబోయే రెండు సంవత్సరాలలో భారతదేశంలోని కీలకమైన నగరాల్లో ప్లాన్ చేయబడిన ఆరు అనుభవపూర్వక దుకాణాలలో మొదటిదని, ఇది సాంప్రదాయ తరగతి గదులు, స్క్రీన్‌లకు మించి పిల్లలు అభ్యాసంలో ఎలా నిమగ్నమవుతుందనే దానిపై కలర్ పెన్సిల్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. "మొదటి రోజు నుండి, కలర్ పెన్సిల్ సరళమైన కానీ శక్తివంతమైన ఆలోచనతో నడపబడుతోందని, అభ్యాసాన్ని సరళంగా, ఆనందంగా, నిజంగా ప్రభావవంతంగా మార్చడం. అనుభవపూర్వక దుకాణం భౌతిక ప్రపంచంలోకి ఈ తత్వశాస్త్రం యొక్క విస్తరణ. ఇది పిల్లలు వారి కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన స్థలంలో చేయడం, అన్వేషించడం, కనుగొనడం ద్వారా నేర్చుకోవడానికి అనుమతిస్తుందన్నారు. యాప్‌లు, గేమ్‌లు, పుస్తకాలు, లెర్నింగ్ టూల్స్ యొక్క మా పెరుగుతున్న పర్యావరణ వ్యవస్థ పిల్లలు, తల్లిదండ్రుల కోసం నిజంగా సమగ్రమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ఈ అనుభవపూర్వక ఆకృతిలో కలిసి వస్తుందని తెలిపారు.

## ఐడీబీఐ బ్యాంక్ 'ఆరోగ్య ఫిక్స్‌డ్ డిపాజిట్' ప్రారంభం

IDBI BANK

విజయవాడ మేజర్ న్యూస్ : వినియోగదారుని శ్రేయస్సు, ఆర్థిక భద్రత పట్ల బ్యాంక్ నిబద్ధతను బలోపేతం చేస్తూ, హామీ ఇచ్చిన రాబడిని టాప్-అప్ ఆరోగ్య బీమా కవరేజ్‌తో కలిపి అందుకునే ఒక ప్రత్యేకమైన ఫిక్స్‌డ్ డిపాజిట్ ప్రొడక్ట్ 'ఆరోగ్య ఫిక్స్‌డ్ డిపాజిట్' పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని ఐడీబీఐ బ్యాంక్ ప్రకటించింది. ఆరోగ్య ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం కింద, వినియోగదారులు 370 రోజుల అవధికి రూ. 7.50 లక్షల స్థిర మొత్తాన్ని పెట్టుబడి పెట్టవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీతో పాటు రూ. 15 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీని పొందవచ్చు. ఈ ప్రొడక్ట్‌కు బ్యాంక్ గుర్తించిన బీమా భాగస్వామి కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ఆరోగ్య బీమా కవర్ అందిస్తారు. ఈ ప్రొడక్ట్ 18 ఏళ్ల నుంచి 58 ఏళ్ల 11 నెలల మధ్య వయస్సు గల స్థానిక వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు.

## రోహిత్ శర్మ, ప్యాడీ అప్టాన్ భాగస్వామ్యంలో రాయల్ స్టాగ్ ఆర్ఎస్ కోడ్




విజయవాడ మేజర్ న్యూస్ : క్రికెట్ జ్వరం తారాస్థాయిలో ఉన్న సమయంలో, సీగ్రామ్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ త్రాగునీరు రాయల్ స్టాగ్ కోడ్ ఆఫ్ లార్జ్‌ను ఆవిష్కరించింది. ఇది బ్రాండ్ అంబాసిడర్, మాజీ టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మెటల్ కండిషనింగ్ కోచ్ ప్యాడీ అప్టన్‌తో కూడిన మొదటి డేటా ఆధారిత కార్యక్రమం, విజయాన్ని డీకోడ్ చేయడానికి విజయాన్ని సంబరం చేయడానికి మించి వెళ్తుంది. ఆర్ఎస్ కోడ్ అనేది రోహిత్ శర్మ లోతైన డేటా విశ్లేషణ ఫలితం. ఇది రాయల్ స్టాగ్ బ్రాండ్ స్ఫూర్తితో కలిపి డేటా సైన్స్‌ను వినియోగించి ఈ క్షణంలో జీవించడం, గొప్పగా జీవించడం సిద్ధాంతాన్ని సంబరం చేసుకోవడం చుట్టూ కేంద్రీకరించబడింది. ఈ ప్రక్రియ విజయాన్ని డీకోడింగ్ చేయడానికి పునాది వేసే నాలుగు విలక్షణమైన వ్యక్తిత్వ లక్షణాలను వెల్లడించింది. పూర్తి కార్యక్రమానికి విశ్వసనీయతను తీసుకురావడానికి, కార్యక్రమానికి సబ్జెక్ట్ నిపుణుడిగా, పెర్ఫార్మెన్స్ డేటాను అర్థవంతమైన ఆలోచనలుగా అనువాదం చేసిన కాంపైన్ ప్యాడీ అప్టాన్‌ను చూపిస్తుంది.

# పెడన పట్టణాన్ని స్వచ్ఛ పెడనగా మార్చడమే లక్ష్యం

## ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ వెల్లడి





**పెడన, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సహకారంతో రూ.42.90 లక్షలతో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (బయో రెమి డేషన్) పనులను ప్రారంభోత్సవం చేశామని పెడన పట్టణాన్ని స్వచ్ఛ పెడనగా మార్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ మేరకు డంపింగ్ యార్డ్‌లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన సమస్య అయిన పారిశుధ్యం నిర్మూలన తద్వారా ఏర్పడిన డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కోసం స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ చైర్మన్ ని కలిసి పెడన లో ఉన్న పరిస్థితులను వివరించుట జరిగిందని తెలిపారు.త్వరలోనే డంపింగ్ యార్డు లెగసీ వ్యర్థ పదార్థాలను సంపూర్ణంగా తొలగించుట ద్వారా స్వచ్ఛ పెడన సాధించుకోవాలని ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పట్టణాల్లో ఏర్పడిన డంపింగ్ యార్డులలో వ్యర్థ పదార్థాలు తొలగించే కార్యక్రమం వేగవంతంగా చేపట్టిందని అన్నారు ఇందుకు ప్రజల సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అనంతరం రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ బయో రెమిడేషన్ పనులు ఎప్పుడో ప్రారంభించాల్సి ఉన్నపటికీ మున్సిపల్ పాలకపక్షం నిర్లక్ష్యం వహించడం యువ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ప్రత్యేక చొరవతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఇందుకోసం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పనులను ప్రారంభించడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, మాజీ వైస్ చైర్మన్లు పూలబాబు, హన్ను, కమిషనర్ కొండయ్య, డి.ఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీలు రద్దు చేయాలని ఎమ్మెల్యేకు, మున్సిపల్ చైర్మన్‌కు వినతి





**పెడన, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పెడన పట్టణ పురపాలక సంఘ ఆశీలు రద్దు చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ కి, పెడన ఎమ్మెల్యే కి, చైర్మన్ కి వినతి పత్రం అందజేశామని పెడన గృహనిర్మాణ, వర్తక వాణిజ్య సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు కృష్ణా జిల్లా కలెక్టర్కు స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్కు మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారికి వినతి పత్రాలు అందించారు.

ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా పట్టణంలోని వ్యాపారులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఆసిల్ వసూళ్లు, వేలం తక్షణమే రద్దు చేయాలని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్‌ని పెడన పార్టీ కార్యాలయంలో కలిసి వ్యాపారుల రోజువారీ ఆర్థిక ఇబ్బందులు, ఆసిల్ వసూలు తీరు అందలి సమస్యను పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా పట్టణ పురపాలక సంఘ చైర్మన్‌ని వారి నివాస గృహం వద్ద కలిసి ఆశీల్ వసూలు సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలను తీసుకుని మా వ్యాపార వర్గాలకు తగు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. చైర్మన్ వారు తగు రీతిలో స్పందించి తప్పని సరిగా సహకరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెడన గృహ నిర్మాణ, వర్తక వాణిజ్య మండలి ఇతర సంఘాల నాయకులు శ్రీనివాస్ వీణం,బొలిశెట్టి బాల రాజు, మోగంటి ప్రసాద్,జల్లూరి వెంకన్న, కొల్లిపర పాండురంగరావు, బూరగడ్డ శ్రీనివాసరావు, మామిడి ఆనంద్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వైద్యుల హక్కుల కోసం విజయవాడలో మౌన దీక్ష




**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడలో గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం మౌన దీక్ష చేపట్టారు. ధర్నా చౌక్, గాంధీనగర్‌లో ఫిబ్రవరి 16న గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,డాక్టరేట్ అవార్డు గ్రహీత కొండి శెట్టి సురేష్ బాబు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న వైద్యులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వాల నుంచి తగిన గుర్తింపు, రక్షణ, సంక్షేమం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

### వైద్యుల ప్రధాన డిమాండ్లు

గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను తక్షణం అరికట్టాలి, ఆపివేసిన పారామెడికల్ శిక్షణను వెంటనే పునఃప్రారంభించాలి, గ్రామీణ వైద్యులకు ఇళ్ల స్థలాలు, పట్టాలు మంజూరు చేయాలి, జీవో465ను పూర్తి స్థాయిలో అమలు చేయాలి, ప్రభుత్వ జీవనోపాధి పాలసీని అమలు చేయాలి, అనుభవం ఉన్న వయోవృద్ధ వైద్యులకు పెన్షన్ ఇవ్వాలి, ఆర్టికల్ 36 ప్రకారం సీనియర్ ప్రాక్టిషనర్లను హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తించి ఉపాధి కల్పించాలి, ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జాతీయ అధ్యక్షులు బి.ఆర్ ఆంజనేయులు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నర్రా సునీత, రాష్ట్ర నాయకులు పసుపులేటి శ్రీనివాస్, రాజా రత్నం, సందీప్ కుమార్, తెలంగాణ జేఏసీ నాయకులు రవీంద్ర, ఖలీల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం మౌన దీక్ష నిర్వహించామని నాయకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలకు గ్రామీణ వైద్యులు వెన్నెముకలుగా ఉన్నారని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ దీక్షకు రాష్ట్రం నలుమూలల నుంచి గ్రామీణ వైద్యులు, మహిళా వైద్యులు, మద్దతుదారులు భారీగా హాజరై విజయవంతం చేశారు.



## జి.కొండూరులో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిబ్రవరి 16 సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గర్భిణీ స్త్రీలకు విజయవాడ, సూర్యారావు పేటలోని అనురాగ్ హెల్త్ కేర్ - వి.ప్రజ్ఞ వారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్య నిపుణులు డా. వి. కుసుమ కుమారి, డా. రత్నశ్రీ విలేకరులకు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం వాసన సీతారావమ్మ - అంజయ్య మెమోరియల్ ట్రస్టు, వి.ప్రజ్ఞ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో గర్భిణీస్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి గర్భిణి సమయంలో ఎదుర్కొనే సమస్యలు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, మాతా శిశువు సురక్షితంగా ఉండేలా వైద్యులు తమ సలహాలు, అందచేశారు. మా ఈ ట్రస్టు ద్వారా జరిగే ఈ ఉచిత వైద్య సేవలను జి. కొండూరు పరిసర ప్రాంత గర్భిణీ స్త్రీలు ఎల్లవేళల ఉపయోగించుకోవచ్చని ట్రస్టు ప్రెసిడెంట్ డా. వి. నాగ మల్లేశ్వర రావు, (మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ హెల్త్ కేర్) తెలియచేశారు.

## నందం నాగరాజును యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కంటిచూపును కోల్పోయినా మొక్కవోని దీక్షతో ఉన్నత విద్యను పట్టుదలగా చదివి గ్రూప్ 2 పరీక్షల్లో విజేతగా నిలిచిన నందం నాగరాజు యువతకు స్ఫూర్తిప్రదాత అని చల్లపల్లి రాజా కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపకులు, విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబ శివరావు అన్నారు. చల్లపల్లి మండలం సాలిపేటకు చెందిన నిరుపేద యువకుడు నాగరాజు గ్రూప్ 2 పరీక్షల్లో ఉత్తీర్ణులై ఏపీపీఎస్సీ హెచ్ఓడి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైన నేపథ్యంలో పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నాగరాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగరాజును, తల్లి వెంకటేశ్వరమ్మను పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందించారు. నాగరాజు చల్లపల్లి రాజా హైస్కూల్ పూర్వవిద్యార్థి కావటం విద్యాసంస్థకు గర్వకారణమన్నారు. నాగరాజును యువత స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించాలనీ, విద్యతోనే కుటుంబానికి స్థిరత్వం, అభివృద్ధి సాధించగలరని తెలిపారు. నాగరాజుకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, స్నేహితులు, గురువుల చేయూతకు ఫలితం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్సీఎస్ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఛైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, పూర్వవిద్యార్థులు పాగోలు దుర్గాప్రసాద్, రాజులపాటి శ్రీనివాసరావు, రాజులపాటి సురేష్, కోట పోతురాజు, సుభానీ, తమ్మిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

## ఐలాపురం వెంకయ్య మృతి బడుగు బలహీనవర్గాలకు తీరనిలోటు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మృతి బడుగు బలహీనవర్గాలకు, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అవనిగడ్డ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నేత మీర్ రిజ్వాన్ అన్నారు. చల్లపల్లిలో రిజ్వాన్ కార్యాలయం వద్ద వెంకయ్యమరణానికి సంతాపం తెలియచేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ నేతలు కొండేటి భాస్కరరావు, వేములమడ నాగేశ్వరరావు, నిమ్మకూరు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు జగ్గవరపు బాబూరావు, చల్లపల్లి వెంకటేశ్వరరావు, మహమ్మద్ అన్సారీ, షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి అందే మీకోసం అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఇనకుదురు పేట సీఐ ఎస్ పరమేశ్వర్ తో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమం అనంతరం డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన దాదాపు 3 వేలకు పైగా నిష్క్రియ బ్యాంకు ఖాతాలు ఇనోపరేటివ్ బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయని, ఆయా శాఖల అధికారులు తక్షణం బ్యాంకులను సంప్రదించి ఈకేవైసీలు సమర్పించి అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరును మెరుగుపరిచేందుకు, రాష్ట్ర ప్రభుత్వం కీలక సూచికలతో ఎంప్లాయి పర్ఫామెన్స్ ట్రాకింగ్ సిస్టం (ఈ పి టి ఎస్) అప్లికేషన్ ను అందుబాటులోకి తీసుకురానున్నదని, దీనిపై జిల్లా అధికారులు తమ సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ కోర్సులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, దీనిపై ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పూర్తి చేయించే విధంగా తమ సిబ్బందికి సూచించాలని చెప్పారు. ఈ నెల మూడవ శుక్రవారం కలెక్టరేట్లో ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించనున్నామని, ఉద్యోగులు తమ సమస్యలను అర్జీ రూపంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారిణిలు ఎన్ పద్మావతి, జే జ్యోతి, జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, మార్క్ ఫెడ్ డీఎం మురళీ కిషోర్, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి సోమశేఖర్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 145 అర్జీలు





## ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి

## అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లాస్థాయి కార్యక్రమానికి 145 అర్జీలు వచ్చాయని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టి అర్జీదారులు సంతృప్తి చెందేలా దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి రెవెన్యూ, రెవెన్యూయేతర అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో 62 రెవెన్యూ అర్జీలు, 83 రెవెన్యూయేతర అర్జీలు వచ్చాయి. రెవెన్యూయేతర అర్జీల్లో పురపాలక శాఖకు 24, పోలీసు శాఖకు 18, డీఆర్‌డీఏకు 7, గృహనిర్మాణానికి ఆరు అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్‌కు 4, వ్యవసాయ, ఆరోగ్య శాఖలకు మూడు చొప్పున అర్జీలు అందాయి. విద్య, మార్కెటింగ్, విభిన్న ప్రతిభావంతులు, రహదారులు-భవనాలు, ఆర్‌ఐవోకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. విద్యుత్, ప్రజా రవాణా, ఎండోమెంట్, పశుసంవర్ధక, డ్వామా, అడవులు, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సంబంధిత శాఖాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. రెవెన్యూ, రెవెన్యూయేతర దరఖాస్తులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంపై క్షేత్రస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సత్వర పరిష్కారానికి కృషిచేయాలన్నారు.



## మొక్కులు తీర్చుకునేందుకు వేలంకిని మాత వద్దకు టీడీపీ నేతల పయనం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మొక్కుకున్న టీడీపీ నేతలు వారి మొక్కులు తీర్చుకోవడానికి ఇక్కడికి సుమారు 800 కిలోమీటర్ల దూరంలోని తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధ క్రైస్తవ పుణ్యక్షేత్రం వేలంకిని మాత వద్దకు పయనమయ్యారు. జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూదిరెడ్డి సురేష్, బేతపూడి నరసయ్య, భట్టిప్రోలు నాగేశ్వరరావు, బట్టపర్తి రాజు, మంతెన శ్రీనివాసరావులు సోమవారం కారులో అక్కడకు బయలుదేరారు. మైలవరం ఎమ్మెల్యేగా వసంత కృష్ణప్రసాదు గెలుపొందాలని వారు ఆకాంక్షిస్తూ, ఆయనతో పాటు కూటమి గెలిస్తే వేలంకిని మేరీమాత ఆలయానికి విచ్చేసి ప్రార్థనల్లో పాల్గొంటామని వారు మొక్కుకున్నట్లు తెలిపారు. వీరికి మండల టీడీపీ అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, జి.కొండూరు టీడీపీ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), అభినందనలు తెలిపారు.

## ఈడేపల్లి జోడుగుడుల దేవస్థానంలో నవగ్రహ దేవత ఆరాధన రుద్రాభిషేకం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆగమ శాస్త్రం ప్రకారం వేద పండితులు అర్చకులు పుణ్య దంపతులచే నిర్వహించారు. రేపు ఈడేపల్లి జోడుగుడుల దేవస్థానంలో మంగళవారం అమావాస్య పురస్కరించుకుని కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు అనంతరం బుధవారం మహా అన్న సమారాధన ఏర్పాటు చేసినట్టు ఆలయ చైర్మన్ వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో రామ్మోహన్రావు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, పాలక మండలి సభ్యులు తోట పవన్, రామాచారి, దింటకుర్తి ప్రసాద్, చింత శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటి వారి నూతన వస్త్రాలంకరణ వేడుకలలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** కోమటి వారి నూతన వస్త్రాలంకరణ వేడుకలలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సోమవారం పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు గ్రామ వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోమటి వెంకట నారాయణ మనుమరాలు చిన్నారి దివ్యను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవుని మందిర నిర్మాణం మహోన్నతమైన కార్యం

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య

## సెయింట్ థామస్ చర్చ్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంపాల సీతారామయ్య

## జంపాలకు ఘన స్వాగతం పలికి... ఆత్మీయ సన్మానం చేసిన చర్చ్ కమిటీ



**కొండపల్లి, మేజర్ న్యూస్ :** కొండపల్లి బి కాలనీ వద్ద డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సెయింట్ థామస్ చర్చ్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జంపాల సీతారామయ్యకి మేళతాడాళతో, బాణసంచా పేలుళ్లతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థన నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జంపాల సీతారామయ్య మాట్లాడుతూ సెయింట్ థామస్ చర్చ్ నిర్మాణం ప్రారంభం అవటం సంతోషకరమని తెలిపారు. దేవుని మందిర నిర్మాణం అనేది మహోత్కరమైన కార్యమని ఇలాంటి కార్యక్రమంలో తాను భాగస్వామ్యం అయినందుకు ఆనందంగా ఉందని అన్నారు. వీలైనంత త్వరగా మందిన నిర్మాణం పూర్తి చేసి సంఘం సభ్యులు కమిటీ సభ్యులపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చీఫ్ ఇంజనీర్ రామాంజనేయులు కూడా పూర్తి సహకారాలు అందిస్తున్నారని, అందరి సహకారంతో దేవుని కార్యం సక్రమంగా జరగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



## ఎన్ఆర్ఐ జయకర్ దంపతులకు సన్మానం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డకు చెందిన ఎన్ ఆర్ ఐ, అమెరికాకు చెందిన నావెల్టీ ఇన్ఫోటెక్ సీఈవో నీలా జయకర్ – నిరుపమ దంపతులను బీఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక అంబేద్కర్– జగజ్జీవన్ రామ్ సామాజిక భవనంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పలువురు దళిత, ప్రజా సంఘాల నేతలు జయకర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జయకర్ నిరుపమ దంపతుల సేవలను కొనియాడారు. అమెరికాలో ఉంటూ సొంతూరు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. కరోనా, వరదల సమయంలో నిత్యావసర వస్తువులను అందించడంతో పాటు అంబేద్కర్, జగజ్జీవన్రామ్ విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారన్నారు. ఉపాధ్యాయుడు కర్రా సుధాకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, వైఎస్సార్సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, దళిత నాయకులు చింతా ప్రసాద్. మోహన్, గౌరుముచ్చు రాకేష్, మద్దాల నాగమల్లేశ్వరరావు, దీకుళ్ళ భాస్కర్, మద్దాల ప్రసాద్, అనూప్, తెనాలి భరత్ పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలోశాంతి కళ్యాణం




**మొవ్వ మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన మొవ్వ లో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వరాలయంలో ఆలయ అర్చకులు మొవ్వ.బుచ్చి రామ రవీంద్రనాథ్ ఠాగూర్ ( రవి) ఆధ్వర్యంలో సామూహిక శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, మండపరాధన కళ్యాణ వేడుకలు మేళతాళాల మధ్య వేదమంత్రోచరణలనడుమ శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ శాంతి కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మన నగరం -మన ఇల్లుతో సమానం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** మన నగరం –మన ఇల్లు తో సమానం అని, నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, వన్ టౌన్, ప్రకాశం బ్యారేజ్, భవాని ఘాట్, కృష్ణవేణి ఘాట్, ఏలూరు రోడ్, పటమట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతిరోజు రహదారులలో క్రమ తప్పకుండా పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా నిర్వహించాలని, డ్రైన్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, కాలుష్య రహితంగా ఉంచేందుకు ప్రతిరోజు డివైడర్ల లో, రోడకు ఇరువైపులా ఉన్న మొక్కలకు నీరు పోసి వాటిని హరితంగా ఉంచేటట్టు చర్యలు తీసుకోవాలని, మన ఇంటిని పరిశుభ్రంగా ఎలా చూసుకుంటామో విజయవాడ నగరాన్ని కూడా మన ఇల్లు గా భావించి ప్రతిరోజు పరిశుభ్రంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, సిబ్బంది, పాల్గొన్నారు.



# పులిగడ్డ సర్కిల్ వద్ద మృత్యు సాక్షి



## ప్రమాదాల నివారణకు వినూత్న మార్గం ఎంచుకున్న అవనిగడ్డ పోలీస్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. కృష్ణాజిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ ఆదేశాల మేరకు, అవనిగడ్డ డిఎస్పీ టి.విద్యాశ్రీ నేతృత్వంలో, అవనిగడ్డ సిఐ జి. యువకుమార్, ఎస్ ఐ కె.శ్రీనివాస్‌లు ఈ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. మాటలతో చెప్పే హెచ్చరికల కంటే, కళ్లకు కనిపించే దృశ్యం ప్రాణాల విలువను చాటి చెబుతుందని నమ్మిన పోలీసులు, పులిగడ్డ సర్కిల్ వద్ద గతంలో ప్రమాదానికి గురైన ఒక కారును “డెమో“గా ప్రదర్శిస్తున్నారు. పులిగడ్డ సర్కిల్ అంటేనే ప్రమాదాలకు నిలయంగా మారిందన్న చేదు నిజం మనందరికీ తెలిసిందే. గతంలో ఇక్కడ ఎన్నో ఘోర ప్రమాదాలు జరిగాయి, మరెన్నో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఎందరో తల్లుల కడుపుకోతకు, మరెన్నో కుటుంబాల విషాదానికి ఈ ప్రాంతం సాక్షిగా నిలిచింది. సరిగ్గా అదే ప్రాంతంలో ఇప్పుడు పూర్తిగా ధ్వంసమై, ఇనుప తుక్కులా మారిన ఈ కారు అస్థిపంజరాన్ని చూడగానే ప్రతి వాహనదారుడి లోనూ ఒక్కసారిగా వణుకు పుట్టించే విధంగా కారును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి ఈ ప్రమాద తీవ్రత స్పష్టంగా కనిపించేలా, ఆ ధ్వంసమైన కారుపై పోలీసులు రేడియం స్టిక్కర్లు అంటించారు. చీకట్లో వాహనాల లైట్లు పడగానే ఈ రేడియం స్టిక్కర్లు మెరుస్తూ, అతివేగం ఎంతటి భయంకరమైన పరిణామాలకు దారితీస్తుందో నిశ్శబ్దంగా హెచ్చరిస్తున్నాయి. పులిగడ్డ సర్కిల్ మీదుగా వెళ్లే ప్రతి వాహనదారుడికి ఈ కారు ఒక మేల్కొలుపులా కనిపిస్తోంది. వేగం ఇచ్చే క్షణికానందం కంటే, మీ కోసం ఇంట్లో ఎదురుచూసే కుటుంబ సభ్యుల చిరునవ్వే ముఖ్యం అని ఈ వాహన శిథిలాలు గుర్తుచేసే విదంగా ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తోంది. మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు ఆ మెరిసే కారు శిథిలాల వైపు ఒక్కసారి చూడండి.. అది మీ ప్రాణానికి ఇచ్చే విలువైన సలహా అని గ్రహించండి..

# విజయవాడ రూరల్ మండలంలో  ఓ వీఆర్వో నిర్వాకం

## కబ్జాకోరులకు అండగా పొజిషన్ సర్టిఫికెట్ ల జారీ

## కలెక్టర్ దృష్టికి బాధితులు

## విచారణకు ఆదేశించిన కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామాల్లో విఆర్వోల ఆధిపత్యం  కబ్జా కోరులకు కాసులు కురిపిస్తున్నాయి. చందర్లపాడులో పొజిషన్ సర్టిఫికెట్ల భాగోతం వెలుగులోకి వస్తే తాజాగా విజయవాడ రూరల్ మండలంలో కొన్ని గ్రామాల్లో విఆర్ వో పొజిషన్ సర్టిఫికెట్ల జారీ అంశం బయటకొచ్చింది. తాజాగా బాధితులు కలెక్టర్ లక్ష్మీశా దృష్టికి తీసుకెళ్ళడంతో విచారణకు ఆదేశించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే విజయవాడ రూరల్ మండలంలోని నాలుగైదు గ్రామాల  విఆర్ వో పై పొజిషన్ సర్టిఫికెట్ల జారీపై ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. విజయవాడ రూరల్ మండలంలోని నాలుగైదు గ్రామాలకు ఒక్కరే విఆర్ వో కావడంతో ఆడిందే ఆటగా పాడిందే పాటగా నడుస్తుందన్న ఆరోపణలు  వినిపిస్తున్నాయి. కాసులిస్తే తిమ్మిని బొ మ్మిని చేయగల సత్తా ఈ విఆర్వోలో ఉందని కబ్జాకోరులు, బ్రోకర్లు ఎక్కువగా టచ్‌లో ఉంటారని తెలుస్తోంది. అయితే స్థలం ఎక్కుడుంది... ల్యాండ్ ఎవరి పేరు ఉంది... అది పట్టా భూమా లేక రిజిస్ట్రేషన్ భూమా ఇవన్నీ అవసరం లేదు కాసులిస్తే చాలు పొజిషన్ సర్టిఫికెట్ అది కూడా డేట్ ఉండదు.. స్థలం నెంబర్ కూడా ఉండదు పొజిషన్ సర్టిఫికెట్ జారీ చేసేస్తారన్న ప్రచారం జరుగుతోంది.

దీంతో విజయవాడ రూరల్ మండలంలోని ఓ విఆర్ వో పొజిషన్ సర్టిఫికెట్ జారీ  అంశం తో అసలు స్థలం యజమానులు రోడ్డున పడే పరిస్థితి కనిపిస్తోంది. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా విఆర్ వో పొజిషన్ సర్టిఫికెట్ జారీ తో పోలీసులు సైతం డైలమాలో పడుతున్నారు. దీంతో కబ్జాదారులు ఆ స్థలాలకు ఇంటి పన్నులు సృష్టించేసి అమ్మేస్తున్న వైనం వెలుగులోకి వస్తున్నాయి. దీంతో  ఎమ్మార్వో  విఆర్వోకు షోకాజ్ నోటీస్ జారీ చేసి వివరణ కోరినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవలే కలెక్టర్ కు సైతం ఫిర్యాదు అందడంతో సదరు విఆర్ వో పై సీరియస్ అయ్యారు. విచారణ జరపమని ఆదేశాలు జారీ చేశారట.  చూడాలి విఆర్ వో కనుసన్నల్లో ఉన్న మిగతా  కొన్ని గ్రామాల్లో పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేయగా మరికొన్ని గ్రామాల్లో పొజిషన్ సర్టిఫికెట్ అడిగితే నోటీస్ జారీ చేసినట్లు తెలుస్తోంది.. డబ్బులిచ్చినోళ్ళకు ఒకలాగా ఇవ్వనోళ్ళకు మరోలా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చూడాలి కలెక్టర్ విచారణలో ఇంకెన్ని విషయాలు బయటపడతాయోనని...

**విజయవాడ రూరల్ మండలంలోని నాలుగు గ్రామాల విఆర్వో అవినీతి అక్రమాలపై మరిన్ని కథనాలు నేటి దినపత్రిక సూర్య లో తరువాయి సంచికలో...**

# వైభవంగా దుర్గా నాగేశ్వరస్వామి రథోత్సవం

## ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

## డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు





**మోపిదేవి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదకళ్లేపల్లిలో ఉన్న సుప్రసిద్ధ దక్షిణ కాశీ క్షేత్రం శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం సాయంత్రం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు, మహా శివరాత్రి వేడుకలు పురస్కరించుకొని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో రథోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు బుద్ధు ప్రసాద్ నేతృత్వంలో వేద పండితులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణమూర్తులకు పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల అనువంశిక ధర్మకర్తలు ముఖ్య అతిథిగా విచ్చేసి రథోత్సవం ప్రారంభించారు. విద్యుత్ దీప కాంతుల మధ్య వేలాది భక్తుల నడుమ రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళారూపాల ప్రదర్శన విశేషంగా భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలో జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవనిగడ్డ డి.ఎస్.పి తాళ్లూరి విద్యశ్రీ, చల్లపల్లి, అవనిగడ్డ సిఐలు ఈశ్వరరావు, యువకుమార్ తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. రెవెన్యూ, పంచాయతీ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది తమ వంతు సేవలు అందించారు. దేవస్థాన అధికారులు, ఉద్యోగులు, గ్రామ ప్రజాప్రతినిధులు రథోత్సవం విజయవంతం అయ్యేలా తమ సహకారం అందచేశారు.



# ప్రతి అర్జీకి ఆన్‌లైన్ నమోదు

## పారదర్శక వ్యవస్థ తో, రూపాయి ఖర్చు లేకుండా సీఎంఆర్‌ఎఫ్ఆర్థిక సహాయం

## పేదలకు వరంగా మారిన ఎమ్మెల్యే కార్యాలయం

## ప్రజల విశ్వాసమే మా బలం

## ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** సింగ్ నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు 60వ, 62వ, 63వ డివిజన్‌లకు చెందిన పలువురు లబ్ధిదారులకు మొత్తం రూ.5,82,000 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ ఎమ్మెల్యే కార్యాలయం పేద, బడుగు వర్గాల ప్రజలకు ఒక వరంలా మారిందని, ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్‌లో అందుతున్న ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు లేదా పార్టీ నాయకుల ద్వారా అర్జీలు అందజేసినా, ప్రతి దరఖాస్తును ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించి అర్హులైన వారికి గౌరవప్రదంగా చెక్కులు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికి రూపాయి ఖర్చు లేకుండా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. పార్టీ నాయకుల సమక్షంలో చెక్కులను బాధితులకు అందజేస్తూ పూర్తిస్థాయి పారదర్శకత పాటిస్తున్నామని, దీనివల్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. “బొండా ఉమ ఎమ్మెల్యే అయితే మాకు న్యాయం జరుగుతుంది, అందుబాటులో ఉంటారు” అనే విశ్వాసంతో ప్రజలు గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, డివిజన్ పార్టీ నాయకులు, బూత్ ఇన్‌చార్జీలు, కార్పొరేటర్లు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు అందరూ నిత్యం ప్రజల్లో ఉండి సేవలందిస్తున్నారని అన్నారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నామని, అనంతరం అధికారులు నేరుగా బాధితుల ఇళ్లకు వెళ్లి సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గతంలో అర్జీలు నిర్లక్ష్యానికి గురయ్యే పరిస్థితులు ఉండేవని, కానీ ఇప్పుడు ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో వ్యవహరిస్తున్నామని అన్నారు. గత 20 నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిధి వినియోగంలో గణనీయమైన సహాయం అందించామని, రాబోయే మూడు సంవత్సరాల్లో కూడా ఇదే బాధ్యతతో మరింత వేగంగా ప్రజాసేవ కొనసాగిస్తామని అన్నారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేస్తామని బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, బేవర సూర్య, జలకం రాజా, కోలా శ్రీను, ప్రధాన కార్యదర్శులు కంచేటి నాగరాజు, క్లస్టర్ కంచి ధనశేఖర్, మోత్కూరి కాసిం, పైడి శ్రీను, ఎం.మల్లేశ్వరరావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివునికి సెంట్రల్ ఎమ్మెల్యే పూజలు






**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** సెంట్రల్ నియోజకవర్గంలోని రాధా నగర్, పాయకాపురం ప్రాంతంలో ఉన్న శ్రీ శారదా చంద్రమౌళీశ్వర పంచాయతన దేవాలయంలో నిర్వహించిన మహాశివుని పూజా కార్యక్రమాలలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతి, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి, భక్తులతో కలిసి శివనామస్మరణలో పాల్గొన్న బొండా ఉమ, మహాశివుని ఆశీస్సులు ప్రతి ఇంటికి చేకూరాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా కూటమి నాయకులతో కలిసి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, స్వయంగా అన్నప్రసాదం అందిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 64వ డివిజన్ అధ్యక్షులు కే రవికుమార్, 62వ డివిజన్ ఇంచార్జ్ పైడి శీను, 63వ డివిజన్ అధ్యక్షులు లంబా వైకుంఠం,,ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబు, సీనియర్ నాయకులు కోరాడ రమణ, పోట్నూర్ అప్పలనాయుడు, సూర్యనారాయణ, పరిమి వెంకట్, తోటకూర రమేష్ బాబు,కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు

### కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అధికారుల నిరంతర పర్యవేక్షణతో ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర, శాఖాధిపతులతో మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బంది ని పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తనివ్వకుండా చూడాలని, ఒకవేళ ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తినచో వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 19 ఫిర్యాదులు స్వీకరించగా, అందులో పట్టణ ప్రణాళిక 12, ప్రజారోగ్యం 2, ఇంజనీరింగ్ 2, రెవెన్యూ 2, ఎస్టేట్ 1 ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జనరల్ ఎ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు పాల్గొన్నారు.



## ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ధ్యానచంద్ర ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం సాయంత్రం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ), అసిస్టెంట్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరాభివృద్ధికి పన్ను వసూళ్లు ఎంతో ముఖ్యమని, నగరపాలక సంస్థ పరిధిలోగల వివిధ పనులైన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, డ్రైనేజ్ పన్ను, నీటి పన్ను అన్ని వసూలు చెయ్యాలని, నగరపాలక సంస్థకు ఎక్కువ మొత్తంలో బకాయిలు ఉన్న ఖాళీ స్థలాల పన్ను నుంచి ఎక్కువగా రాబట్టాలని అందుకు ప్రత్యేక కృషి చెయ్యాలని అన్నారు. ప్రతిరోజు లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, అసిస్టెంట్ కమిషనర్లు ఎ.యూ.బి. శర్మ, డి. ఎస్.ఎస్. శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం రథోత్సవాన్ని ప్రారంభించిన సీపీ



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం వన్ టౌన్ రథం సెంటర్ నుండి శ్రీకన్యకాపరమే శ్వరి రథం పై శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల రథోత్సవ కార్యక్రమాన్ని నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దంపత సమేతంగా కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో భక్తులు,పోలీస్ అధికారులు




తో కలసి రధాన్ని లాగే కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు మాట్లాడుతూ...వేదమంత్రాలు, మేళతా ళాలు, కళానృత్యాలు, కోలాటాల మధ్య భక్త జనసందోహంతో, ఊరేగింపు సందడిగా నేత్రపర్వంగా జరిగిందిని, అందరికి ఆ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వా మివారు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. షిరిన్ బేగం, ఏ.డి.సి.పి. జి రామకృష్ణ, పశ్చిమ ఏ.సి.పి. దుర్గారావు, ఇతర ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో “47” ఫిర్యాదులు.



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం నిర్వహణ. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు డీసీపీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితుల నుండి మొత్తం 47 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసు కున్నారు. **ఫిర్యాదుల వివరాలు:** భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు 29, భార్యాభర్తలు, కుటుంబ కలహాలు 03, వివిధ మోసాలు 01, మహిళా సంబంధిత నేరాలు 03, దొంగతనాలు 01, ఇతర వివిధ సమస్యలు 10. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

# మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌కి స్వాగతం పలికిన, నాయకులు, అధికారులు







**మచిలీపట్నం/గన్నవరం మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్ ఫౌండేషన్ అధినేత బిల్ గేట్స్ గన్నవరం విమానాశ్రయం చేరుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూ నికేషన్స్, ఆర్టిజిఎస్ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రివంగలపూడి అనిత, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ ప్రధాన కార్యదర్శి యువరాజ్, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ.విద్యాసాగర్ నాయుడు బిల్ గేట్స్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయం డైరెక్టర్ ఎం ఎల్ కె రెడ్డి, గుడివాడ ఆర్డిఓ జి బాల సుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.



## బిల్ గేట్స్‌కు గుర్రపు డెక్కతో వస్తువుల తయారీ వివరించిన జిల్లా కలెక్టర్



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ బిల్ గేట్స్ కు గుర్రపు డెక్క వాటర్ హ్యాసింత్ నారతో తయారుచేసిన హస్తకళా బుట్ట సంప్రదాయ కలంకారి శాలువాతో ఆత్మీయంగా స్వాగతం పలికి సత్కరించారు. గుర్రపు డెక్క నారతో తయారుచేసిన బుట్టను పరిశీలించిన వెంటనే బిల్ గేట్స్ ఆసక్తి వ్యక్తం చేస్తూ, దాని తయారీ విధానం, ఉత్పత్తి నేపథ్యం గురించి కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి ప్రతిగా కలెక్టర్ స్పందిస్తూ, కృష్ణాజిల్లాలో గుర్రపు డెక్క వాటర్ హ్యాసింత్ విరివిగా లభిస్తుందని, ఆ సహజ వనరును సమర్థవంతంగా వినియోగిస్తూ స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి మహిళలకు హస్తకళా ఉత్పత్తులు హ్యాండీక్రాఫ్ట్ తయారీలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా వివిధ రకాల పర్యావరణ హిత కళాకృతులను తయారు చేయిస్తున్నామని వివరించారు. మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామంలో డ్వాక్రా మహిళలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి, వారి ద్వారా ఈ హస్తకళా ఉత్పత్తులను హ్యాండీక్రాఫ్ట్ తయారు చేయించి, లేపాక్షి, టీటీడీ ఇతర సంస్థలకు ఆర్డర్లు అందిస్తూ మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మరింత మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. గుర్రపు డెక్క నారతో తయారుచేసిన హ్యాండీక్రాఫ్ట్ పై బిల్ గేట్స్ ఆసక్తి చూపడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిణామం ద్వారా కృష్ణాజిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మైలవరం క్రీడాకారిణుల ప్రతిభ



**మైలవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మైలవరానికి చెందిన ముగ్గురు క్రీడాకారిణులు విశేష ప్రతిభను కనబరిచి మెడల్స్ ను సాధించారు. రాజమండ్రిలో ఈనెల 14, 15 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మైలవరం ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారిణులు సిల్వర్, బ్రాంజ్ పతకాలతో జయ కేతనం ఎగురవేశారు. ఎం.ఆశ్రిత కీర్తి( 76 కేజీల విభాగంలో) 237.5 కేజీల బరువు ఎత్తి రజిత పతకం సాధించారు. ఎం.శ్రీలక్ష్మి (69 కేజీల విభాగంలో) 220 కేజీల బరువు ఎత్తి కాంస్య పతకాన్ని సాధించారు. వి.సువర్ణ (47 కేజీల విభాగంలో) 180 కేజీల బరువు ఎత్తి కాంస్య పతకాన్ని సాధించారు. ఈ పతకాలు సాధించిన క్రీడాకారిణులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఫిట్ జోన్ జిమ్ కోచ్ బుడిపుటి వెంకట్రావును ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ వరి మల్లేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు, సెక్రటరీ సకల సూర్యనారాయణ అభినందించారు. అదేవిధంగా మైలవరం పట్టణ ప్రముఖులు పలువురు వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### 18వ తేదీ నుంచి

## అద్దంకి నాంచారమ్మ ఉత్సవాలు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదప్రోలు శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు అమ్మవారి పుట్టినిల్లు అయిన శ్రీ గంగానమ్మ తల్లి ఆలయం వద్దకు వస్తారు. అక్కడ నుండి 15 రోజులు పాటు ఊరేగింపు జరుగుతుంది. అమ్మవారు ఊరేగింపు శివరామపురం, కప్తాను పాలెం, కాసానగర్, చల్లపల్లి, పెదప్రోలు గ్రామాల్లో జరుగుతుంది. అమ్మవారు ప్రతి ఇంటింటికి వెళ్లి భక్తుల పూజలందుకోవడం విశేషం. మార్చి 4వ తేదీ అమ్మవారి జాతర మహోత్సవం జరుగుతుంది. ఉదయం 11 గంటలకు అన్న సమారాధన, జాతర మహోత్సవంలో రాత్రి వివిధ కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు, సినీ మ్యూజికల్ నైట్, తీన్మార్ వాయిద్యాలు, శక్తి వేషాలు, నాటకాలు, మిమిక్రీ షో, మ్యాజిక్ షో, డీజేలు, ప్రభలతో జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. పెదప్రోలు ప్రధాన సెంటర్లో ఆరోజు రాత్రి ఒంటి గంటకు అమ్మవారు గంగానమ్మ తల్లి ఆలయం నుంచి డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ పల్లకి మీద అంగరంగ వైభవంగా ఆలయానికి చేరుకుంటారు. గురువారం ఉదయం ఐదు గంటలకు ఆలయానికి చేరుకుంటారు. సాయంత్రం అమ్మవారికి పవళింపు సేవతో అమ్మవారి జాతర ముగుస్తుంది. ఉత్సవ ఏర్పాట్లను దేవస్థాన అభివృద్ధి కమిటీ పెద్దలు కూరపాటి కోటేశ్వరరావు, పాలకవర్గ పెద్దలు, దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

### సాంకేతిక ప్రపంచానికి కొత్త దారులు చూపిన..

## ఆత్మీయ అతిథికి హార్దిక స్వాగతం





**విజయవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** విజయవాడ పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన సందర్భంలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజ శేఖరబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. పచ్చని మొక్కను అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. స్వాగత కార్య క్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, షిరిన్ బేగం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బిల్ గేట్స్ అమరావతి పర్యటన సందర్భంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతా ధికారులతో కలిసి గౌరవ సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, ప్రభుత్వ పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలను బిల్‌గేట్స్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిం చారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హాజరయ్యారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999